సంవత్సర చందా : రూ. 150/-
సంచిక : రూ. 15/-

# భావవీణ

జూన్ -2013



# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. కోటిగొంతులు | - శ్రీదాశరథి | 3 |
| 2. అనువాదంలో రకాలు | - ప్రొ॥ వెలమల సిమ్మన్న | 5 |
| 3. కావ్య సౌందర్యము | - శ్రీ టి. రాజశేఖర్ | 9 |
| 4. కీచక భారతం | - శ్రీ వెలపాటి రామరెడ్డి | 12 |
| 5. పగటివేషాలు | - డా॥ బూసి వెంకటస్వామి | 13 |
| 6. కథావాహిని కథలు | - శ్రీ సాకే నాగరాజు | 16 |
| 7. విన్నపం | - శ్రీ గోపీనాథరావు | 19 |
| 8. వేమన పద్యాలు | - డా॥ చిన్నం రాజారాం | 21 |
| 9. దళితోద్ధరణ | - శ్రీ వెలపాటి రామరెడ్డి | 24 |
| 10. శ్రీనివాసుడు | - శ్రీ నరేష్‌కుమార్ నాయక్ | 27 |
| 11. ఆకాంక్ష | - శ్రీ సయ్యద్ ముజీర్ | 30 |
| 12. ఆచార్య యార్లగడ్డ | - శ్రీమతి అనూరాధ | 31 |
| 13. తాళ్లపాక కవులు | - డాక్టరు జి. రమ | 35 |
| 14. విషాదభావన | - డాక్టరు రాచకొండ నరసింహశర్మ | 38 |


## 'భావవీణ' - చందావివరాలు

| | | | |
|---|---|---|---|
| ప్రధానపోషకులు | రూ. 10,000/- | జీవితసభ్యత్వము | రూ.2,000/- |
| పోషకులు | రూ. 5,000/- | సంవత్సరం చందా | రూ. 200/- |

విడిప్రతి 20 రూపాయలు

చందాదారులుగా చేరండి - మిత్రులను చేర్పించండి !

సాహిత్య పత్రికను ప్రోత్సహించండి !!


రోహిణి టవర్స్
2/11, బ్రాడీపేట,
గుంటూరు - 2

ఫోన్ : 0863- 2352982
సెల్ : 9440033715

మేనేజరు
భావవీణ

email. bhavaaveena@sify.com
email. srikrishnaraokolla@yahoo.co.in

# తుమురాడ పాపకవి 'కాళిందీకల్యాణం' కావ్య సౌందర్యం

- శ్రీ టి.రాజశేఖర్,
పరిశోధక విద్యార్థి,
ప్రాచ్య పరిశోధన సంస్థ,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం,తిరుపతి.

తెలుగు సాహిత్యం అవధులులేని అనంత సాగరం లాంటిది. అలాంటి ఈ సాహిత్య చరిత్రలో పేరుగాంచిన కవులు కొందరైతే, తాముురాసిన కావ్యాలతో పాటూ తాము కూడా అముద్రిత గ్రంథాలయాల్లో మగ్గుతున్న వారు కొందరు. అలాంటి వారి రచనలు వెలికితీసి కావ్య సౌందర్యాన్ని లోకాని కెరుక పరచాల్సిన కనీస బాధ్యత నేటి పరిశోధకులపై ఉంది. ఆ కోవకు చెందినవాడు తుమురాడ పాపకవి. ఆయన రచనే కాళిందీ కల్యాణం.

మనకున్న పౌరాణిక వాఙ్మయాన్ని అనుసరించి శ్రీకృష్ణుని అష్టమహిషుల్లో రుక్మిణి, సత్యభామకున్నంత ప్రాధాన్యత తక్కినవారికి లేదు. ప్రబంధయుగం అంతరించిన తరువాత కావ్యనిర్మాణం చేస్తున్న కొందరు [illegible]త్రకథల రూపకల్పనకు నడుంబిగించారు. [illegible]యకుండా కొత్తదనాన్ని ఆకాంక్షించిన ఆ [illegible]ష్ణుని అష్టమహిషులకు ప్రాధాన్యత నివ్వాలని భావించారు. అందుకే దక్షిణాంధ్రయుగంలోను క్షీణయుగంలోనూ, అనేక కల్యాణకావ్యాలు రచింపబడ్డాయి. ఆచార్య జి.నాగయ్య గారన్నట్లు మంగళాదీనీ మంగళమధ్యానీ, మంగళాంతానీచ కావ్యాని అనే మాటను వారు పాటించి ప్రబంధ రచనలో వైవిధ్యం చూపారు. కల్యాణకావ్యం అనేది ప్రత్యేక ప్రక్రియ కాకపోయినా ప్రబంధాల్లో ప్రత్యేకశాఖగా మలిచారు. కృష్ణునికి జరిగినన్ని పెండ్లిళ్ళు మరేదైవానికి జరగలేదు. బహుశా దేవతల్లో అధికసతులు కలిగినవాడు ఆయనే కాబట్టేమో. ఈ పరంపరలో ఒక్క రుక్మిణీ కల్యాణాలే దాదాపు పదికిపైగావచ్చాయి. సత్యభామా పరిణయాలు. జాంబవతి పరిణయాలు, కాళిందీ కల్యాణాలు, మిత్రవిందా పరిణయాలు, నాగ్నజితి పరిణయాలు. లక్షణాపరిణయాలు లెక్కకు మించి వచ్చాయి. ఈ పరంపరలో సాలూరి సంస్థానంలో రచింపబడ్డదే కాళిందీ కల్యాణం.

తుమురాడ పాపకవి సాలూరి సంస్థానంలో ఆస్థానకవిగా ఉండి ఈ కావ్యరచన చేసినట్లు తెలుస్తోంది. ఈయనకాలం 1780-1850 ఈయన శ్రీరామచంద్రుని భక్తునిగా చెప్పుకున్నాడు. తండ్రి బుచ్చనార్యుడు. గురువు నిష్ఠల అప్పనార్యుడు. ఈతడు భారద్వాజగోత్రుడు. ఆపస్తంభ సూత్రుడు. పాపకవి ఒక్క కాళిందీ కల్యాణమే కాకుండా శ్రీరామకథా సుధార్ణవం వైరాగ్య దర్పణం కూడా రాశాడు. ఈ తాళపత్రప్రతులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్యపరిశోధన సంస్థలో ఉన్నాయి. కాళిందీ కల్యాణాన్ని డా॥ ఎలవర్తి చంద్రమౌళి పరిష్కరించి పీఠికతో 2010 సంవత్సరం ప్రచురించారు. వైరాగ్యదర్పణం అలభ్యం.

కాళిందీ కల్యాణం మూడాశ్వాసాల శృంగార ప్రబంధం. సాలూరి సంస్థాన పాలకుడు. సన్యాసిరాజు (1803-30) ఈకృతి ప్రేరకుడు. శ్రీరామభద్రుని భక్తుడైన పాపకవి కాళిందీ కల్యాణాన్ని ఆయనకే అంకితం చేశాడు. శ్రీకృష్ణుని అష్టమహిషీమణుల్లో ఒకరైన కాళిందీని వివాహం చేసుకోవడం దీనిలోని ఇతివృత్తం. ఈ శృంగార ప్రబంధంలో మిశ్రమ ఇతివృత్తం పాటించబడింది. కవి తనకంటే ముందు వచ్చిన కాళిందీ కల్యాణేతి వృత్తాలను పరిశీలించి తన కావ్యాన్ని రాశాడు. ఈకవిపై పోతన ప్రభావం అధికంగా ఉందని అనిపిస్తుంది. ఎందుకంటే పోతన స్వతహాగా శివభక్తుడు. ఆయన ఒకనాడు గంగానది తీరంలో తర్పణమిస్తూ మహేశ్వరాధన చేస్తున్న సందర్భంలో ఆయనకు సాక్షాత్కరించింది. రామభద్రుడు. రాయమని కోరింది భాగవతం. అదేవిధంగా రామచంద్రుని భక్తాగ్రేసరుడైన సన్యాసిరాజు కలలో రాముడు కన్పించి ఒక కృతిరాసి తనకు

అంకితమివ్వమంటాడు. ఆరాజు పాపకవికి ఈకావ్యం అప్పగిస్తే పాపకవి శ్రీకృష్ణుడు కాళిందిని పెళ్ళి చేసుకున్న కథను గ్రహించి కావ్యంగా రాయడం జరిగింది.

మూడాశ్వాసాలు కలిగిన ఈ కాళిందీ కల్యాణంలోని ప్రథమాశ్వాసంలో కృష్ణుడు అప్పటికే రుక్మిణిని వివాహం చేసుకుని ఉన్నాడు. జాంబవతిని, సత్యభామను పెళ్ళాడుతాడు. .ద్వితీయాశ్వాసంలో ఋష్యశృంగునికి, శాంతకు వివాహం జరుగుతుంది. తృతీయాశ్వాసంలో కావ్యనాయిక కాళింది, శ్రీకృష్ణుని వివాహం చేసుకోవడంతో కావ్యం ముగుస్తుంది.

కవి తనకంటే ముందువచ్చిన శ్రీకృష్ణ కాళిందీల వివాహఘట్టాన్ని ఆధారంగా గ్రహించి స్వకపోల కల్పనలతో ఈ కాళిందీ కల్యాణం రాశాడు. కాళింది కృష్ణుల వివాహం గురించి ఆరుకావ్యాలు వచ్చాయి. వాటిలో తుమురాడ పాపకవి రాసిన ఇతివృత్తశైలి. విశిష్టంగా ఉంది. మూలంలోగానీ, తనకు పూర్వం వచ్చిన కాళిందీ కళ్యాణాల్లో గానీ తన ఇతివృత్తాల్ని, అంటే ఋష్యశృంగుని వృత్తాంతం చొప్పించాడు. ఇది పాపకవి వర్ణనా వైదుష్యానికి తార్కాణంగా చెప్పవచ్చు.

ప్రబంధోచితమైన మిశ్రమ ఇతివృత్తాన్ని స్వీకరించి కవి చక్కని కల్పనలతో, వర్ణనలతో శృంగార భావాలను సమర్థవంతంగా పోషిస్తూ కాళిందీ కల్యాణం శృంగార ప్రబంధాన్ని తీర్చిదిద్దాడు. శ్రీకృష్ణుని విరహాన్ని.

"ఉసురను, లేచు, జూచు, తలయూఁచు
ముదుంగు సువర్ణచేలమున్
ముసుగిడు, కన్నుమోడ్చుకొను,
ముద్దియ, ముద్దియ వచ్చుదాక నీ
యసదృశ బాధమానదని "హా"యని,
బాయని కామజాగ్నిచేఁ
బసచెడి యిందిరావరుఁడు పాన్పుగ
మ్రాన్పడియుండి యిట్లనున్" (3-121)

అనే పద్యంలో దృశ్యాన్ని కన్నులకు కట్టాడు. ప్రథమాశ్వాసంలో శమంతకమణి వృత్తాంతో వుంది. శ్రీకృష్ణుని దక్షిణనాయకునిగా నిటబెట్టడంలో ఈకథ ఉపకరిస్తుంది. వీర రసపోషణలో పాపకవి అనన్యమైన ప్రతిభను కనబరిచాడు. అడవి, ఆశ్రమం తప్ప ఇతరమైనవి ఎరుగని ఋష్యశృంగుని రూపాన్ని వర్ణిస్తూ కవిచెప్పిన ఈ పద్యం మనుచరిత్రలో ప్రవరుని ఇంటికి వచ్చిన ఔషధసిద్ధుని రూపాన్ని గుర్తుకు తెస్తుంది.

భసిత సంలిప్త విభాసురాంగము వాని
ప్రకట రుద్రాక్ష మాలికల వాని
దీర్ఘజటాభారదీప్త శిరమువాని
నజినాసనాసీనుడైన వాని
నాసాగ్రవసిత దృగ్భాసురుండగు వాని
కటి జుట్టుకొనిన వల్కలము వాని
లలిత విలాస పలాశ దండమువాని
నజిత ఖండోత్తరీయంబు వాని
చండకిరణుని మాడ్కి నఖండకాంతి
మండితుండగ వాని, విభాండక సుతుఁ
డైన వానిని, ఋష్యశృంగాభి దాను
గాంచి, తతిగోరి బోటులు పొంచియుండ (2-25)

అలాగే పద్యాల్లో చక్కని సంభాషణ సాగించడం నాటకీయశైలిలో పాత్రచేత మాట్లాడించడంలో పాపకవి దిట్ట. ద్వారకాపురంలో పుష్పలావికుల వాక్చాతుర్యాన్ని ఎంత చక్కగా సాగించాడో కింది పద్యంలో చూడవచ్చు.

మాకయిదండ యిమ్మనిన మాటకెయిత్తుమె?
యీము సొమ్మనం
బొక ముదుల్ వదల్చుటకుఁ బోయెదు
ముట్టెదునంత వాడవా?
రాకు మెదంగనుందు మని
రమ్యవచ స్థితి పుష్పలావికల్
జేకొని జట్టి కాంద్రులకు
చిత్తములం గరఁగింతు రప్పురిన్ (1-52)

అదేవిధంగా ద్వితీయా శ్వాసంలో ఋష్యశృంగునికి, వేశ్యాకాంతలకు మధ్య జరిగిన సంభాషణల్లో ప్రతిపద్యమూ రసవత్స్వరమైందే, అదేవిధంగా అంగరాజ్యంలో సంభవించిన కరువును వర్ణించిన

తిరుచూస్తే కవికిగల సామాజిక పరిశీలన అవగతం అవుతుంది.

**ఎక్కడి జప మెక్కడ తప**
**మెక్కడ యోగంబు జ్ఞానమెక్కడ మౌనం**
**బెక్కడ, ధ్యానం బెక్కడ**
**చక్కనిసతి యొదట మెలంగు సమయమునందున్**

అనే పద్యంలో కవికిగల లోకజ్ఞత విశదమవుతుంది. ఇక ప్రకృతి వర్ణనలు కావ్యానికి సొంపును కలిగిస్తున్నాయి. కాళింది అంగాంగవర్ణన, వారకాంతల, వర్ణనలు శృంగార రసాన్ని పరాకాష్ఠకు తీసుకెళ్తాయి.

కందం రాసినవాడే కవి. అనే నానుడి లోకవిదితం, అలాంటి కంద పద్యాల్లో చక్కని ప్రాసల ద్వారా రచనకు సొబగులద్దాడు కవి. ఒక పదాన్ని పునరావృతం చేస్తూ రచనకు చక్కదనాన్ని కూర్చాడు.

కాళింది విరహంతో మలయ మారుతాన్ని దూషించే సందర్భంలో 'పవనా' అనే పదం పద్యంలో శ్లేష చమత్కారంతో సాగింది.

**'పవనా' పవనానంగనో**
**పవనా వినియోదము, మలయపర్వతరాజో**
**పవనాగతిమానియుంజా**
**పవనాదర వృత్తి యస్మదాదుల మీఁదన్ (3-175)**

అలాగే అర్జునుడు కాళింది చెలికత్తెలతో మాట్లాడే సందర్భంలో చెలికత్తెలు 'వీరలు నోచిన ఫలమెట్లు జరుగునో? అని బాధతో కూడిన సందేహాన్ని వ్యక్తం చేసినపుడు, అర్జునుడు ఎలాంటి సందేహం అవసరం లేదని అంటూ -

**"హరిపుత్రిక హరి సోదరి**
**హరిభాషిణి హరిసువదన హరి మణికచయున్**
**హరి మధ్యమ యగునీసతి**
**హరి పత్నియు నగుట కింక నాశ్చర్యంబే" (3-91)**

చెప్పినమాటలు రసగర్భితంగా సాగాయి. ఇలాంటి పద్యాలెన్నో కవికిగల ప్రతిభను వ్యక్తం చేసేవిగా వున్నాయి.

ఈవిధంగా సాగిన పాపకవి కాళిందీ కల్యాణంలో సంస్కృత పద ప్రయోగం ఎక్కువైనా, సందర్భోచితంగా అచ్చతెనుగు పదాలను జోడించి తన సత్తాచాటుకున్నాడు. ద్వితీయాశ్వాసంలో శృంగారానికి సంబంధించిన పద్యాల్లో శ్లేష చమత్కారాలు వాడి కావ్య సౌందర్యానికి తావి అద్దాడు. శ్రీకృష్ణ, కాళిందిల వివాహాన్ని వర్ణించిన కావ్యాల్లో పాపకవి కావ్యం మేలుబంతి అని చెప్పక తప్పదు.

# 'జిరాక్సు' ప్రతులు పరిశీలింపబడవు

'భావవీణ' సాహిత్యమాస పత్రికకు పలువురు రచయితలు ఇటీవల జిరాక్సు ప్రతులను పంపుచున్నారు. అందెక్కువ భాగము స్పష్టముగా కనిపించుటలేదు. కనుక వారి వారి రచనలను స్వయముగా కాగితమునకు ఒకవైపున మాత్రమే వ్రాసికాని, లేక డి.టి.పి. చేయించి కాని పంపగోరుచున్నాము. లేకున్న ప్రచురించుట సాధ్యపడదు.

- ఎడిటర్.

ISSN 0081 - 3907

SRI VENKATESWARA UNIVERSITY

# ORIENTAL J

VOLUME LV : 2012

ORIENTAL RESEARCH INSTITUTE
SRI VENKATESWARA UNIVERSITY
TIRUPATI - 517 502

## CONTENTS

1. Paintings of Kṛṣṇadēvarāya- An Appraisal 01-08

*- D. Kiran Kranth Choudary*

2. Śrīkṛṣṇadēvarāya's War and Diplomacy : A Note on His Eastern Campaign 09-18

*- P. Bhaskara Reddy*

3. Some Aspects of Taxation during the Vijayanagara Period : A Study 19-26

*- M. Munirathnam*

4 Water Management in Rayalaseema under the Rulers of Vijayanagara 27-30

*- V.Mallikarjuna Reddy*

5. Contribution Śrīkṛṣṇadēvarāya towards Music and Dance 31-38

*- Karanam Sudhakar & Govindu Surendra*

## SANSKRIT

6. विशिष्टाद्वैत दर्शनम् 39-52

*- यन्.यस्. रामानुज ताताचारि*

## TELUGU

7. ఆముక్తమాల్యద (కీలకోపన్యాసం) 53-64

*తుమ్మపూడి కోటీశ్వరరావు*

8. శ్రీకృష్ణ దేవరాయల యుద్ధ విజయాలు- యుద్ధ పద్ధతులు ఆయుధ సామగ్రి 65-76

*రాపాక ఏకాంబరాచార్యులు*

9. ఆముక్తమాల్యద - రాయల సంస్కృతాంధ్ర భాషా వైదుష్యం — 77-86
శలాక రఘునాథ శర్మ

10. చరిత్రలో - ఒక ప్రముఖ విశిష్ట దక్షిణ భారత చక్రవర్తి — 87-102
వి. వేంకట రమణారెడ్డి

11. ఆముక్తమాల్యద వైశిష్ట్యం — 103-110
రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

12. రాయల సాంస్కృతిక రాజ్యం — 111-124
ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి

13. ఆముక్తమాల్యద - ముద్రితాముద్రిత వ్యాఖ్యలు — 125-136
ముదివేడు ప్రభాకరరావు

14. శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి కళలు - వినోదాలు — 137-144
ఆచార్య ఎలవర్తి విశ్వనాథ రెడ్డి

15. విజయనగరరాజుల కాలంలో వెలువడ్డ సాహిత్య ప్రక్రియలు — 145-160
పి.సి. వెంకటేశ్వర్లు

16. శ్రీకృష్ణదేవరాయల కాలమునాటి కడప జిల్లాలోని దేవాలయములు - ఒక పరిశీలన — 161-170
టి. సురేంద్ర రెడ్డి

17. శ్రీకృష్ణదేవరాయలకి కర్నూలు జిల్లాతో ఉన్న సంబంధ బాంధవ్యాలు — 171-178
జె. సత్యభూషణరాణి

18. రాయలనాటి రాజకీయ పరిస్థితులు పరిపాలనా విధానము — 179-188
జె. క్రిష్ణ ప్రసాద్ బాబు

19. శ్రీకృష్ణదేవరాయల రూప గుణ శీలాదులు — 189-200
వర్ధమూడి గిరిధర్ కుమార్.

20. శ్రీకృష్ణదేవరాయల జాతక పరిశీలన 201-208

వి. రాఘవేంద్రరావు

21. గోదా శ్రీ రంగేశ కళ్యాణం - ఆముక్తమాల్యద 209-220

ఎన్. ఆర్. ఎస్. నరసింహ

22. భావవీణ పత్రిక - జీవిత చరిత్రలు 221-226

పి.యస్.ఆర్. సీతాకళ్యాణి & కె. చంద్రశేఖర్

## MANUSCRIPT NOTICE

23. నాగ్నజితీపరిణయము (యక్షగానం) (ప్రబంధము) 227-228

లవర్తి చంద్రమౌళి

24. కాళిందీ కళ్యాణము (పరిణయము) 229-232

టి. రాజశేఖర్

# కాళిందీ కళ్యాణము (పరిణయము)

తెలుగు సాహిత్యంలో ప్రబంధరచన ప్రారంభమైనప్పటినుండి కళ్యాణాలకు (పరిణయం) సంబంధించిన అనేక కావ్యాలు వెలువడ్డాయి. అంతకుముందు వచ్చిన పురాణేతిహాసాల్లో వివాహసంబంధ ఇతివృత్తాలు ఉన్నప్పటికీ కేవలం కళ్యాణాన్ని ఇతివృత్తంగా కల్గి, కళ్యాణంకోసం రచించ బడ్డ కావ్యాలుమాత్రం 16వ శతాబ్దంనుండి ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా శ్రీకృష్ణుడు నాయకుడుగా, ఆయన అష్టనాయికలతో జరిగిన ఒక్కొక్క వివాహాన్ని, వర్ణిస్తూ ఎన్నో ప్రబంధాలు వెలువడ్డాయి. తాళ్లపాక చిన్నన్న అష్టమహిషీ కళ్యాణం లాంటి ద్విపద కావ్యాలు కేవలం కళ్యాణ సంబంధశాఖకు చెందినవే. ఇలా శ్రీకృష్ణుడు ఒక్కొక్క నాయికను వివాహం చేసుకొన్న తీరును వివరిస్తూ పారిజాతాపహరణం, జాంబవతీ పరిణయం, సత్యభామాసాంత్వనం, రుక్మిణీకళ్యాణంవంటి ఎన్నో ప్రబంధాలను కవులు రాశారు.

శ్రీకృష్ణుని అష్టభార్యల్లో ఒకరైన కాళిందితో వివాహం ఎలా జరిగిందనే విషయాన్ని ఇతివృత్తంగా తీసుకొని కొన్నిప్రబంధాలు వెలువడ్డాయి. సూర్యునిపుత్రికైన కాళిందిని శ్రీకృష్ణుడు వివాహం చేసుకొన్న కథను వర్ణిస్తూ రాసిన ప్రబంధాలు శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాచ్యపరిశోధనా సంస్థలో మూడు వున్నాయి.

1. కాళింది కళ్యాణం - తుమురాడ పాపకవి - R 443 & R 526
2. కాళింది పరిణయం - చామర్తి సుందరశేషగిరిరాయకవి - R 499
3. కాళింది పరిణయం - దొందరాజు అచ్చయ్య - R 340

వీటిలో మొదటిదైన తుమురాడ పాపకవి రాసిన కాళింది కళ్యాణాన్ని 2009లో డా॥ ఎలవర్తి చంద్రమౌళిగారు పరిష్కరించి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధనాసంస్థ ద్వారా ప్రచురించారు.

మూడవదైన దొందరాజు అచ్చయ్యరాజు రాసిన కాళింది పరిణయం అనే అముద్రిత కాగితప్రతి అసమగ్రంగానూ, అసంపూర్ణంగానూ వుంది.

రెండవదైన కాళింది పరిణయం మాత్రం అముద్రితంగా కాగితపు ప్రతిలో సమగ్రంగా లభిస్తుంది. ఇది ఐదు ఆశ్వాసాల ప్రబంధం. దీనికి మాతృకైన తాళపత్రప్రతి లభించడం లేదు. ఒకే ఒక కాగితపు ప్రతిమాత్రమే ఈ ప్రాచ్య పరిశోధన సంస్థలో సమగ్రంగా లభిస్తుంది.

**వివరాలు**

కాగితపు ప్రతి సంఖ్య = R 499

పొడవు : 27 సె.మీ. వెడల్పు : 20 సె.మీ.

పత్రంలో పంక్తులు : 20 మొత్తం పత్రాలు : 146

స్థితి : బాగుంది - సమగ్రము

ఈ గ్రంథంలోని "ఇది శ్రీ మధుమారమణ కరుణాకటాక్ష వీక్షా సుధారస పరిలబ్ధ సరస కవితా వినందిత రసికజన సముదయ సకలరాజ సభాంతరాళ జేగీయమానయ ఘటనాఘటనచాతురీసామర్థ్య సమారంభితయుక్త కార్యనిర్వాహక సదయ హృదయ నిరంతరానుష్ఠి తైలధారావ దవిచ్ఛిన్న శుద్ధ బుద్ధ బ్రహ్మతత్త్వ సాక్షాత్కార విద్వజ్జన విధేయ చామర్తి వంశ పయః పారావార సంపూర్ణ మాత్రేయ పాపయామాత్య పౌత్ర వేంకటమంత్రి పుత్ర కణ్వసగోత్రపవిత్ర విబుధ మిత్ర సుందర శేషగిరిరాయకవి పురంధర ప్రణీతంబైన కాళిందీ పరిణయంబను మహాప్రబంధంబునందు" అవే ఆశ్వాసాంతగద్యనుబట్టి ఈ కవి కణ్వ గోత్రుడనీ, పాపయామాత్యుని మనుమడని, వేంకటమంత్రి కొడుకనీ తెలుస్తుంది. ఈ గ్రంథంలోని ప్రథమాశ్వాసంలో కృతికర్త, కృతిభర్త వంశ వర్ణనలు ఉన్నాయి. వాటిని చూసి కాలనిర్ణయం చేయవచ్చు.

**ఈ ప్రబంధ ప్రారంభం**

శ్రీ కమలాక్షి జగ్గ నునుజెక్కులు ముద్దిడి తమ్ములంపు డా
లా కలకంఠి బోనడవ నల్లన నవ్వినట్ల సేయుత
త్కోకకుచన్ కవుంగిటను గూర్చి తదాప్తి దొలంగ జేయు సు
శ్లోకుడు రుక్మిణీవిభుడు నొంపుగ నింపుగ మమ్ము బ్రోవుతన్

**ముగింపు :**

సకల భువన రక్షా సంతతారాతి శిక్షా
మకర దళన దక్షా మంజులాంభోరు హాక్షా
ప్రకటిత నిజవక్షా పాండవానీక పక్షా
బకదనుజ విపక్షా భానుపూర్వాప్తదీక్షా

ఈ కాగితపుప్రతిని 1917-18సం॥లో వేమంగి లక్ష్మీనరసింహ శర్మగారు మాతృక నుండి చూసి రాసినట్లు, దాన్ని వెంకటసుబ్బయ్యశాస్త్రి మాతృకతో అవే 19/8/18 సరిచూసినట్లు వివరాలున్నాయి. ఈ కాగితపు ప్రతిని పరిష్కరించి సాహితీలోకానికి అందించవలసిన అవసరం వుంది.

- టి. రాజశేఖర్

* * *